www.prajasakti.com

ప్రజాశక్తి

ఆదివారం 10 మార్చి 2024

5

తూర్పుగోదావరి

11న వికలాంగులకు ఉపకరణాల పంపిణీ

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

వికలాంగులకు ఈ నెల 11న ఉపకరణాలు అందజేయనున్నట్టు ఎంపీ, వైసిపి సిటీ కో ఆర్డినేటర్ మార్గాని భరత్ రామ్ తెలిపారు. శనివారం ఈ మేరకు ఆయన ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ ఉపకరణాల పంపిణీ కార్యక్రమం సోమవారం ఉదయం 9 గంటలకు ప్రారంభమవుతుందని తెలిపారు. గత డిసెంబరు నెలలో నిర్వహించిన శిబిరానికి 601 మంది హాజరయ్యారని, వీరందరికీ రూ.1.27 కోట్ల విలువైన 900 వివిధ ఉపకరణాలను అందజేస్తామని ఎంపీ తెలిపారు. మూడు చక్రాల బండ్లు, వినికిడి యంత్రాలు, చేతి కర్రలు తదితర పరికరాలతో పాటు. బ్యాటరీ మోటార్ మూడు చక్రాల బండ్లను అందజేయనున్నామని ఎంపీ భరత్ తెలిపారు. పరికరాలు తీసుకునేందుకు వచ్చేవారు తప్పనిసరిగా రశీదు, లేదా ఆధార్ కార్డు తీసుకు రావాలన్నారు.

దళారుల చెరలో దుంప రైతులు

- గిట్టుబాటు ధర ఇప్పించాలని మొర
- ప్రభుత్వం కాపాడాలని రైతులు వినతి

ప్రజాశక్తి- గోకవరం

ఈ ఏడాది దుంప ధర పెంచక పోతారా, పంట బాగా పండక పోతుందా అని ఎంతో ఆశతో రైతులు సాగు చేపట్టారు. దిగిబడి అంతంత మాత్రమే. మద్దతు ధర దుంప తెంచితే దిగుబడి రైతన్నను నిరాశ పర్చింది. పచ్చి దుంప పుట్టెకు గతేడాదియ రూ.2000 ఇస్తే ఈ ఏడాది రూ.1900 నుంచి రూ.1600కు పడిపోయిందని దుంప రైతులు చెబుతున్నారు. గోకవరం మండలంలోని మల్లవరం గ్రామంలో చేపడుతున్న కేరళ దుంప (ఎండబెట్టిన దుంప ముక్క) 70 కేజీలు గత సంవత్సరం రూ.2000 నుంచి రూ.2500 ఉంటే ఈ సంవత్సరం రూ.1600కు దించేశారు. దీంతో తీవ్రంగా నష్టపోతున్నామని పెట్టుబడులు కూడా రావడం లేదని కౌలు రైతులు వాపోతున్నారు. ఈ దుంప ఎక్కువగా కేరళ, చెన్నై, తమిళనాడు రాష్ట్రాలకు ఎగుమతి అవుతుంది. ఒకపక్క పీకల్లోతు నష్టాల్లో కూరుకుపోయిన రైతులను దుంపను ఎగుమతి చేసే దళారులు కుమ్మక్కయి గిట్టుబాటు ధర లేకుండా దోచేస్తున్నారన్నారు. దుంప రేటును తగ్గించి కొనుగోలు చేస్తున్నారన్నారు. గతంలో రాజమహేంద్రవరం, జగ్గంపేట, సామర్లకోట, పెద్దాపురం తదితర ప్రాంతాల నుండి కమీషన్‌దారులు వచ్చి నేరుగా రైతుల వద్ద నుండి దుంపను కొనుగోలు చేసేవారని అప్పట్లో గిట్టుబాటు ధర రూ.2000 నుండి రూ.2700 వరకు చెల్లించేవారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు, కమీషన్‌దారులు అందరూ కుమ్మక్కయి ధరను అమాంతరంగా తగ్గించేసి రైతులను దోచుకుంటున్నారు. అతి తక్కువ రూ.1600 నుంచి రూ.1500 చెల్లించి రైతులను నిలువునా దోచేస్తున్నారని దుంప రైతులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మెట్ట ప్రాంతమైన గోకవరం మండలంలోని మల్లవరం గ్రామంతో పాటు చుట్టుప్రక్కల గ్రామాలలో సుమారు 25 వేల ఎకరాలు కేరళ (ఫారం) దుంప సాగు చేపట్టారు. వర్షాధార పరిస్థితి సరిగా లేక దుంప పంటకు గడ్డుకాలం ఏర్పడింది. ఆరు నెలలపాటు కష్టించి సాగు చేసి ఫలితం కోసం ఎదురుచూస్తున్న రైతులకు నిరాశే మిగిలింది. దిగుబడి గణనీయంగా పడిపోయింది. మరోపక్క కనీస ధర లేకపోవడంతో తీవ్ర నష్టాలను రైతులు చవి చూస్తున్నారు. గతంలో ఫారం దుంప సాగుపై కౌలు రైతులు ఆసక్తి చూపించేవారు. గతంలో ఎకరానికి రూ.15000 చొప్పున కౌలు తీసుకునేవారు. పెట్టుబడి, కూలీలు కలిసి పంట చేతికి వచ్చేసరికి సుమారు రూ.45000 పెట్టుబడు అయ్యేది. వాతావరణం అనుకూలిస్తే సరిగ్గా వర్షాలు పడితే ఎకరానికి 50 బస్తాల నుండి 60 బస్తాలు వచ్చేది, ధర రూ.1500 వస్తే 60 బస్తాలకు ఆదాయం కౌలు రైతులకు సుమారు రూ.70 వేలు పైన చేతికి వచ్చేది. అప్పుడున్న పరిస్థితుల్లో రూ.55 వేలు ఖర్చు పోను ఎకరానికి సాగుపై రూ.20 వేల లాభం వచ్చేది.

దుంప ముక్క ఆరబెట్టిన కళ్లం

ఈ ఏడాది వర్షపాతం పరిస్థితులు బాగా లేని కారణంగా దిగుబడి కనీస స్థాయికి పడిపోయింది. ఎకరానికి 30 నుంచి 35 బస్తాలకు పరిమితం అయ్యింది. ఈ పరిస్థితుల్లో ఎకరానికి రూ.10 వేల నుంచి రూ.20 వేల వరకూ నష్టం వస్తుందని రైతులు చెపుతున్నారు. గతంలో మాదిరి రూ.2,500 మద్దతు ధర కల్పించాలని రైతులు కోరుతున్నారు.

పెట్టుబడులు పెరిగిపోయాయి

ఈ ఏడాది దుంప సాగు దిగుబడి పడిపోయింది. ధర కూడా లేదు. దీంతో తీవ్ర నష్టం కలుగుతోంది. ఎకరానికి రూ.60 వేల వరకు పెట్టుబడి అవుతుంది. నాలుగు ఎకరాలు వేశాను. దిగుబడి మాత్రం అంతంత మాత్రమే ఉండడంతో నష్టాలను చవి చూస్తున్నాము. దుంప రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి.

- బదిరెడ్డి సత్యనారాయణ, మల్లవరం.

దుంప తోట

వర్షాల్లేక తీవ్రంగా నష్టపోయాము

ఈ ఏడాది వర్షాలు తక్కువగా ఉండడంతో దుంప దిగుబడి తగ్గిపోయింది. ఎకరానికి 30 నుండి 35 లోపు బస్తాలు దిగుబడి అయ్య పరిస్థితి. నేను రెండు ఎకరాలు సాగు చేశారు. కొన్నాళ్లుగా సాగు చేస్తున్నాను. నష్టాల్లోనే సాగు చేస్తున్నా కనీసం పెట్టుబడులు కూడా రాని పరిస్థితి. ప్రభుత్వం మద్దతు ధర ప్రకటిస్తే రైతులకు కొంత ఉపశమనం కలుగుతుంది.

- ఆది సత్తిబాబు, మల్లవరం.

దళారుల వల్ల నష్టపోతున్నాము

కమీషనర్‌దారుల వల్ల ఎక్కువగా నష్టపోతున్నాము. సేట్లు రైతుల వద్దకు రాకుండా మధ్యవర్తులను నమ్ముతున్నారు. వారు మా వద్ద తక్కువ ధరకే దుంపను కొనుగోలు చేసి పట్టుకుపోతున్నారు. అక్కడ ఎక్కువ ధరకు అమ్ముకుంటున్నారు. దీనిపై ప్రభుత్వం స్పందించి రైతులకు గిట్టుబాటు ధర కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలి.

- ముమ్మన రమణ, మల్లవరం.

బిజెపి పాలనలో మహిళలపై దాడులు

సదస్సులో ఐద్వా రాష్ట్ర అధ్యక్షులు ప్రభావతి

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

కేంద్రంలోని బిజెపి పాలనలో మహిళలపై మానసిక, శారీరక దాడులు పెరిగాయని పలువురు వక్తలు ఆందోళన వ్యక్తం చేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఐద్వా, శ్రామిక మహిళా సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో మనువాద ప్రమాదం-మహిళల ముందున్న రాజకీయ కర్తవ్యం అంశంపై శనివారం సదస్సు నిర్వహించారు. ఐద్వా సీనియర్ నాయకులు టి.సావిత్రి, అంగన్వాడీ హెల్పర్స్, వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి కె.బేబిరాణి అధ్యక్షత్న నిర్వహించిన ఈ సదస్సులో ఐద్వా రాష్ట్ర అధ్యక్షులు బి.ప్రభావతి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత మనువాద భావజాలం విస్తరించిందన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులు సైతం అమలుకు నోచుకోవడం లేదన్నారు. చిన్నారి అసిఫాపై అత్యాచారం, బిల్కిస్ భానో, భారత రెజ్లర్లపై లైంగిక దాడులు ఇలా ప్రతి సంఘటనలోనూ బిజెపి నేతలు నిందితులకు అండగా ఉన్నారన్నారు. యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు అరుణకుమారి మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలోఈ ఏడాది తీసుకున్న ఇన్‌స్పైర్ ఇన్‌క్లూజన్ నినాదానికి దేశంలో, రాష్ట్రంలో పరిస్థితులు పూర్తి భిన్నంగా ఉన్నాయన్నారు. పీజీ కోర్సులలో మూఢనమ్మకాలు ప్రబలేలా పాఠ్యాంశాలను చేర్చడం ఆందోళనకు గురి చేస్తోందన్నారు. ఐద్వా సీనియర్ నాయకులు టి.సావిత్రి మాట్లాడుతూ పోరాటాల ద్వారానే మహిళల హక్కులు రక్షించుకోగలమన్నారు. ప్రభుత్వ రంగంలోని స్కీము వర్కర్లకు పని భారం పెరిగిందని అన్నారు. కనీస వేతనాలు అమలుకు నోచుకోవడం లేదన్నారు. హక్కుల కోసం జరిగే పోరాటాలను అణగదొక్కేందుకు పాలకులు యత్నిస్తున్నారని తెలిపారు. ఐద్వా జిల్లా కార్యదర్శి పి.తులసి, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి..రాజులోవ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా కోశాధికారి కె.వెంకట లక్ష్మి, మిడ్డే మీల్స్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు చిట్టా బేబీ, ఐద్వా జిల్లా అధ్యక్షులు ఎ.జరీనాషరీఫ్, సునీత, సుబ్బలక్ష్మి, మార్త, శారద, రామలక్ష్మి, యుటిఎఫ్ నాయకులు రాజేశ్వరి, అనిత, ఆశా యూనియన్ నాయకులు హవెల, వెంకట లక్ష్మి, నాగమణి పాల్గొన్నారు.

సదస్సులో మాట్లాడుతున్న ఐద్వా రాష్ట్ర అధ్యక్షులు ప్రభావతి

హౌసింగ్ పీడీగా ముత్యాల శ్రీనివాస్

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

జిల్లా హౌసింగ్ అధికారిగా ముత్యాల శ్రీనివాస్ ఎంతో కీలకమైన బాధ్యతలను నిర్వర్తించాలని కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత పేర్కొన్నారు. శనివారం స్థానిక కలక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలతను శ్రీనివాస్ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ జిల్లాలో ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలని, క్షేత్ర స్థాయిలో హౌసింగ్ అధికారులు, సిబ్బందితో సమన్వయం చేసుకుని లక్ష్యాల సాధనకు కృషి చెయ్యాలని తెలిపారు. సమన్వయ శాఖల అధికారులతో కలిసి లక్ష్యాలను సాధించడం కోసం కార్యాచరణ రూపొందించుకోవాలని ఆదేశించారు. ఎన్‌టిఆర్ జిల్లా మైలవరం తహశీల్దారు శ్రీనివాస్ డిప్యూటీ కలెక్టర్‌గా ప్రమోషన్‌పై జిల్లా హౌసింగ్ ప్రాజెక్ట్ డైరక్టర్‌గా వచ్చారు. శ్రీనివాస్‌కు అభినందనలు తెలిపిన వారిలో హౌసింగ్ అధికారులు జి.పరశురామ్ ఉన్నారు.

కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం ఇస్తున్న పీడీ శ్రీనివాస్

దేశంలో మహిళలకు సముచిత స్థానం

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

భారతదేశంలో ఇదిహాస, పురాణ కాలాల నుంచీ మహిళలకు సముచిత స్థానం లభిస్తోందని కలెక్టర్ మాధవీలత అన్నారు. స్థానిక కంబాల చెరువు సమీపంలోని వై.జంక్షన్ వద్ద ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'స్ఫూర్తి ప్రదాత' ర్యాలీని కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నేటి ఆధునిక కాలంలో ఆరోగ్యవంత మైన జీవన విధానం పట్ల మహిళల్లో అవగాహన కలుగ చేసే కార్యక్రమాలను నిర్వహిస్తూ స్ఫూర్తిగా నిలుస్తున్న ఐఎంఎ మహిళా విభాగం వైద్యులను అభినందించారు. ఆరోగ్య పరిరక్షణపై సమాజ అభివృద్ధికి మహిళా చేరికను ప్రేరేపించండి అనే నినాదంతో ర్యాలీలో పాల్గొనడం పట్ల సానుకూలత వ్యక్తం చేస్తున్నట్లు పేర్కొన్నారు. మహిళల్లో ఆరోగ్యం పట్ల మరింత అవగాహన కల్పించే దిశగా మరిన్ని కార్యక్రమాలను చేపట్టాలని కోరారు. మహిళలు అన్ని రకాలుగా దఢంగా తయారు కావలసి ఉందన్నారు. ఆ దిశలో మహిళల శారీరక, మానసిక, ఆరోగ్య పరంగా, రాజకీయంగా, ఆర్థికంగా బలోపేతం అవ్వడం ద్వారా సాధికారిత సాధించడం సాధ్యం అన్నారు. మహిళల ఆరోగ్యం పట్ల మరింత అవగాహన కల్పించడంలో భాగస్వామ్యం కావాలని మాధవీలత విజ్ఞప్తి చేశారు. ర్యాలీలో పాల్గొన్న మహిళలు చదువుకోవడం ద్వారా సమాజంలో చైతన్యం తీసుకుని రావడం ద్వారా మరింత మందికి ఆదర్శంగా నిలవాలని పిలుపు ఇచ్చారు. ఈ ర్యాలీలో రాజమండ్రి ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ వైఎస్ గురుప్రసాద్, డాక్టర్ సాయి ప్రసాద్, డాక్టర్ ఎన్‌వి.నరసింహారావు, డాక్టర్ డి.భాస్కర్ రాజు, డాక్టర్ డిఆర్‌సి.జోగారావు, డాక్టర్ కె.అరుణ కుమారి, డాక్టర్ పద్మజ, డాక్టర్ ప్రేమలత, డాక్టర్ జి.కాంతి తేజ, డాక్టర్ జి.రాధిక పాల్గొన్నారు.

ర్యాలీని ప్రారంభిస్తున్న కలెక్టర్ మాధవీలత

మహిళలను మభ్య పెట్టే ప్రయత్నాలు

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

ఓటమి భయం పట్టుకున్న ఎంపీ భరత్ రామ్ ఓటర్లను మభ్యపెట్టే ప్రయత్నాలు ప్రారంభించారని, నగరంలోని అన్ని డివిజన్లలో మహిళ ఓటర్లకు చీరలు పంపిణీ చేస్తున్నారని టిడిపి నగర అధ్యక్షుడు రెడ్డి మణేశ్వరరావు పేర్కొన్నారు. ఇంటింటికీ చీరలు పంపిణీ చేసి ఓటర్లను ప్రలోభపెట్టే ప్రయత్నాలను ఎంపీ భరత్‌రామ్ ప్రారంభించారని ఆరోపించారు. ఈ మేరకు కొందరు తమ పార్టీ కార్యాలయానికి భరత్ రామ్ ముఖ చిత్రంతో ఉన్న చీరల బాక్సుల ఫొటోలు, వీడియోలు పంపారని చెప్పారు. సంక్షేమ పథకాలు నిజంగా అర్హులకే అంది ఉన్నా, చేసిన అభివృద్ధి నిజమే అయితే చీరలు పంపిణీ చేయాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు.

కార్టూ'నిజం'

ఆ నష్టాన్ని ఎన్నికలయ్యాక రెండు రెట్లు పెంచి పూడుస్తామయ్యా..!!

తాళ్లపూడిలో పోలీసుల కవాతు

తాళ్లపూడిలో పోలీస్ కవాతు

ప్రజాశక్తి-తాళ్లపూడి

త్వరలో ఎన్నికల సందర్భంగా ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్వేచ్ఛగా ప్రజలు ఓటు హక్కు వినియోగించుకునేందుకు మనోధైర్యాన్ని కలిగించేందుకు సిఆర్‌పిఎఫ్ పోలీస్ సిబ్బంది, స్థానిక పోలీసులతో కలిసి కవాతు నిర్వహిస్తున్నామని కొవ్వూరు డిఎస్‌పి కెసిహెచ్.రామారావు తెలిపారు. డిఎస్‌పి ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రమైన తాళ్లపూడిలో పోలీస్ కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొవ్వూరు డివిజన్‌కు 360 మంది కేంద్ర సాయుధ బలగాలను కేటాయించారని చెప్పారు. ఎస్‌పి ఆదేశాల మేరకు అన్ని గ్రామాల్లోనూ ప్రజలకు ఓటు హక్కు వినియోగంపై ధైర్యం కల్పిస్తున్నామని అన్నారు. ఈ కవాతులో డిఎస్‌పి వెంట కొవ్వూరు సిఐ శ్రీనివాసరావు, తాళ్లపూడి ఎస్ఐ శ్యామ్‌సుందర్ పోలీస్ సిబ్బంది ఉన్నారు.

ఇంగ్లీష్ పరీక్షకు 244 మంది హాజరు

ప్రజాశక్తి-చాగల్లు

చాగల్లు శ్రీ వెలగపూడి రామకష్ణ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం ఇంటర్ మొదటి సంవత్సరం 244 మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు కళాశాల ప్రిన్సిపల్ పావని తెలిపారు. ఇద్దరు విద్యార్థులు పరీక్షకు గైర్హాజరైనట్టు తెలిపారు. పరీక్ష కేంద్రాలకు ఫ్లయింగ్ స్క్వాడ్ వచ్చినట్టు ఆమె తెలిపారు.

కుటుంబాన్ని పరామర్శిస్తున్న బలరామకృష్ణ

పలు కుటుంబాలకు బత్తుల పరామర్శ

ప్రజాశక్తి - సీతానగరం

మండలంలో ఇటీవల మరణించిన పలువురి కుటుంబాలను శనివారం జనసేన రాజానగరం అభ్యర్థి బత్తుల బలరామకృష్ణ పరామర్శించారు. కాటవరంలో జనపాల ఆదినారాయణ కుటుంబ సభ్యులను, వెదుళ్ళపల్లిలో కట్టూరి సత్యనారాయణ కుటుంబ సభ్యులను, ముగ్గళ్లలో కమ్మరి నరసింహమూర్తి కుటుంబ సభ్యులకు, రఘుదేవపురంలో పెందుర్తి రామలక్ష్మి కుటుంబ సభ్యులను, జొన్నగడ్డ కృష్ణ కుటుంబ సభ్యులను పరామర్శించారు.

ఎరియర్స్ ఊసెత్తని ప్రభుత్వం

ప్రజాశక్తి-నల్లజర్ల

పిఆర్‌సి కమిటీ నియమించినప్పటికీ, ప్రభుత్వం దాని విధివిధానాలను రూపొందించకపోవడం శోచనీయమని పెన్షనర్స్ సంఘం మండల అధ్యక్షుడు ఐవి.సత్యం అన్నారు. శనివారం స్థానిక జెడ్‌పి హైస్కూల్లో నిర్వహించిన సమావేశంలో పలువురు మాట్లాడారు. గత ప్రభుత్వం ఎన్నికల ముందు మధ్యంతర భృతి ఆనవాయితీగా ప్రకటించేదని, నేడు ఆ పరిస్థితి లేకపోవడం అందరినీ ఆందోళనకు గురి చేస్తోందన్నారు. పిఆర్‌సి, డిఎ బకాయిలను పెన్షన్‌దారులకు, హక్కుదారులకు, కూడా ఇవ్వకపోవడం దురదృష్టకరం అన్నారు. గతంలో ఉన్న 10 శాతం, 15 శాతం అదనపు క్వాంటం పెన్షన్ మంజూరు చేయాలని కోరారు. అనంతరం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సిహెచ్.కన్నతల్లిని ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో రిటైర్డ్ ఆరోగ్య విస్తరణాధికారి బి.సుధాకర్, అసోసియేట్ అధ్యక్షుడు ఎస్ఎం.ఆలీ సాహెబ్, బాలయ్య, ప్రతాప్, కె.ఏసురత్నం, ఐడివి.అప్పారావు, ప్రభుదాసు పాల్గొన్నారు.

భూపతిపాలెం గురుకులంలో ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి-గోకవరం

భూపతిపాలెం గురుకుల పాఠశాలకు సంబంధించి 5వ తరగతిలో 80 సీట్లకు, 6వ, 7వ, 8వ తరగతి మిగిలిన ఖాళీలకు అర్హత కలిగిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ బి.రవి తెలిపారు. రాష్ట్రంలోని 7 జూనియర్ కళాశాలలకు, 1 డిగ్రీ కళాశాలకు కూడా దరఖాస్తులు స్వీకరిస్తున్నట్టు చెప్పారు. ఆన్‌లైన్‌లో ఈ నెల 31వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

4వ విడత చేయూత నిధుల విడుదల

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం రూరల్, కడియం

4వ విడత వైయస్సార్ చేయూత నిధుల విడుదల కార్యక్రమం స్థానిక ఇన్నీసుపేట బాలికల ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించారు. మంత్రి వేణుగోపాలకృష్ణ స్థానిక నాయకులు అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాజమండ్రి రూరల్ నియోజవర్గానికి సంబంధించి నగర పాలక సంస్థలోని 16 సచివాలయాల పరిధిలోని 2,284 మంది లబ్ధిదారులకు రూ.428.25 లక్షలను వైఎస్ఆర్ చేయూత క్రింద వారి బ్యాంకు ఖాతాలకు జమ చేసినట్టు తెలిపారు. పేదవానికి జబ్బు చేస్తే వారి ఆర్థిక స్థితిగతులు వెనుకబడి ఆర్థికంగా బలోపేతం చెందలేదని గుర్తించిన నాటి సిఎం వైఎస్.రాజశేఖర్ రెడ్డి ఆరోగ్యశ్రీని ప్రవేశపెట్టి పేదవాని ఆరోగ్య ఆర్థిక భద్రతలకు భరోసా అందించారన్నారు. సిఎం జగన్మోహన్ రెడ్డి రూ.25 లక్షలకు ఆరోగ్యశ్రీని పెంచారన్నారు. ఆరోగ్య సురక్ష, ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ ద్వారా ఇంటింటికీ వైద్య సేవలు 108, 104 వాహనాల ద్వారా వైద్య సౌకర్యాన్ని అందిస్తున్నారన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా అర్హులైన అక్క చెల్లెలమ్మలకు చేయూత ఆర్థిక సహాయాన్ని అందించి వారికి ఆసరాగా సిఎం వైఎస్.జగన్ నిలిచారని పేర్కొన్నారు. నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ పిఎం.సత్యవేణి, ఎంహెచ్ఒ వి.వినూత్న, స్థానిక నాయకులు కొప్పినీడి ప్రసాద్ బాబు, అంగాడి సత్యప్రియ, దుంపా చంద్రారెడ్డి, పడమటి కామరాజు, పి.నాగమణి, చిన్న పాల్గొన్నారు.

కడియం మండలానికి సంబంధించి 4వ విడతగా వైఎస్ఆర్ చేయూత పథకం కింద 4,154 మంది లబ్ధిదారులకు రూ.7,78,87,500 జమ చేసినట్టు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి చెల్లుబోయిన వేణు గోపాల కృష్ణ పేర్కొన్నారు. శనివారం కడియం జిల్లా పరిషత్ హైస్కూల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి పాల్గొని లబ్ధిదారులకు చెక్కును అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలో ఇప్పటి వరకు గత నాలుగు విడతలుగా 15,444 మంది లబ్ధిదారులకు రు.28.86 కోట్లు జమ చేసినట్టు తెలిపారు. జగనన్న ప్రభుత్వం మహిళల ఆర్థిక సాధికారతకు ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ రాజ్ మనోజ్, వైసిపి నాయకులు యాదల సతీష్ చంద్ర స్టాలిన్, గిరజాల బాబు, తాడాల చక్రవర్తి, ఈలి గోపాలం, దుళ్ల సర్పంచ్ కొండపల్లి పట్టియ్య పాల్గొన్నారు.



చేయూత నిధులకు సంబంధించి చెక్కు అందిస్తున్న మంత్రి వేణు

టిడిపి శంఖారావం ఏర్పాట్ల పరిశీలన

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

మోరంపూడిలోని జెమినీ మైదానంలో ఆదివారం నిర్వహించనున్న టిడిపి శంఖారావం సభ ఏర్పాట్లను తెలుగుదేశం పార్టీ ఎంఎల్ఎ అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్ పలువురు నాయకులతో కలిసి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాజీ ఎంఎల్‌సి ఆదిరెడ్డి అప్పారావు, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ మీడియాతో మాట్లాడారు. ఈ ఎన్నికల శంఖారావం సభకు శ్రీకాకుళం ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు, మాజీ మంత్రులు సుజయకృష్ణ రంగారావు, కెఎస్.జవహర్ తదితరులు హాజరువుతారని తెలిపారు. టిడిపికి రాజమహేంద్రవరం సిటీలో బలమైన నాయకత్వం ఉందన్నారు. రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గంలోని అన్ని డివిజన్ల నుంచి వేలాది మంది ఈ సభకు హాజరవుతారన్నారు. ఈ సభలో వైసిపి అధికారం చేపట్టిన ఈ ఐదేళ్లల్లో రాష్ట్రాన్ని ఎలా సర్వనాశనం చేసిందీ, అప్పుల ఊబిలోకి ఎలా నెట్టిందీ ప్రజలకు వివరిస్తామన్నారు. ఈ సభ సుబ్రహ్మణ్య మైదానంలో నిర్వహించాల్సి ఉండగా అధికార పార్టీ అధికారులపై ఒత్తిడి తీసుకువచ్చి ఆ మైదానాన్ని తమకు ఇవ్వకుండా చేశారని చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శులు కాశి నవీన్ కుమార్, వాసిరెడ్డి రాంబాబు, పార్టీ పరిశీలకురాలు చిల్లా జగదీశ్వరి, నగర అధ్యక్షులు రెడ్డి మణేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి బుడ్డిగ రాధ, ఉపాధ్యక్షులు ఉప్పులూరి జానకి రామయ్య, కోశాధికారి శెట్టి జగదీష్, మరుకుర్తి రవి యాదవ్, మర్రి దుర్గా శ్రీనివాస్, కార్యదర్శి కిలపర్తి శ్రీను, మజ్జి రాంబాబు, కొయ్యల రమణ, దాస్యం ప్రసాద్, సంసాని ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఏర్పాట్లను పరిశీలిస్తున్న టిడిపి నాయకులు

దిష్టి బొమ్మను దహనం చేస్తున్న నాయకులు

ఎంఎల్ఏ గోరంట్ల దిష్టిబొమ్మ దహనం

ప్రజాశక్తి-కడియం

బిసి సంక్షేమం శాఖ మంత్రి చెల్లుబోయిన వేణు గోపాలకృష్ణపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ దేవి సెంటర్‌లో శనివారం ఎంఎల్ఏ గోరంట్ల బుచ్చయ్య చౌదరి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి వేణు రాజమహేంద్రవరం రూరల్ వైసిపి ఇన్‌ఛార్జిగా నియమితులై కేవలం రెండు నెలలే అయినప్పటికీ పారిశుధ్యం విషయంలో, నియోజకవర్గ అభివృద్ధి విషయం క్షణం తీరిక లేకుండా నిరంతరం శ్రమిస్తున్నట్టు చెప్పారు. మంత్రిపై ఈ విధమైన వ్యాఖ్యలు చేయడం చాలా దారుణం అన్నారు. బుచ్చయ్య చౌదరి పదేళ్లుగా నియోజకవర్గ ఎంఎల్ఏగా ఉన్నప్పటికీ నియోజకవర్గంలో ఏ విధమైన అభివృద్ధీ జరగలేదన్నారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి పట్టియ్య, దాసరి శేషగిరి, దొంతంశెట్టి వీరభద్రయ్య, మహమ్మద్ సర్కార్ బాషా, దండుబోయిన మూర్తి, చింతపర్తి రాంబాబు, గుత్తుల వాసు, సురేంద్ర, రామకృష్ణ పాల్గొన్నారు.

కార్యకర్తకు గోరంట్ల ఆర్థిక సాయం

ప్రజాశక్తి-కడియం

గొంతు క్యాన్సర్‌తో బాధ పడుతున్న, మండలంలోని వీరవరం గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ కార్యకర్త అల్లక చందద్రావుకు రూరల్ ఎంఎల్ఏ గోరంట్ల బుచ్చయ్య చౌదరి శనివారం రూ.15 వేల ఆర్థిక సాయం అందజేశారు. వీరవరంలోని చంద్రరావు కుమారుడు శ్రీనివాస్ స్వగృహానికి వెళ్లిన గోరంట్ల స్థానిక పార్టీ నాయకులతో కలిసి నగదు సాయం అందజేశారు. టిడిపి మండల అధ్యక్షుడు వెలుగుబంటి రఘురామ్, అన్నందేవుల కోదండరాముడు, గోరు నాగేశ్వరావు, దొంతంశెట్టి శ్రీనివాస్, కూరుకూరి కిషోర్, వాసిరెడ్డి బాబీ ఆయన వెంట ఉన్నారు. అనంతరం మండలంలోని దామిరెడ్డిపల్లిలో అనారోగ్యంతో మృతి చెందిన గాజుల సత్యవతి కుటుంబాన్ని ఎంఎల్ఏ గోరంట్ల బుచ్చయ్య చౌదరి పరామర్శించారు.

నేరాలు ఘోరాలు

సచివాలయ ఉద్యోగికి గాయాలు

ప్రజాశక్తి - సామర్లకోట

మండలంలోని పనసపాడు గ్రామ సచివాలయం విద్యుత్ ఉద్యోగి రాజు విద్యుత్ షాక్‌తో తీవ్ర గాయాలయ్యాయి. మండల పరిధిలోని వికె.రాయపురం గ్రామ సమీపాన 11కెవి వైరు, ఇతర మరమ్మతుల పనుల్లో నిమగ్నమై ఉండగా విద్యుత్ షాకుకు ఆయన గురయ్యారు. విద్యుత్ విధి నిర్వహణలో ఫోన్ మాట్లాడుతూ అలసత్వం వహించడం వల్లే ఈ ప్రమాదం సంభవించిందని ట్రాన్స్‌కో అధికారులు వెల్లడించారు. దీనిపై రాజు బంధువులు ట్రాన్స్‌కో అధికారుల తప్పిదం వల్లే ఈ ప్రమాదం జరిగిందని ఆరోపించారు. ప్రమాదానికి గురియైన రాజును చికిత్స నిమిత్తం మాధవపట్నంలోని ఓ ప్రయివేటు ఆసుపత్రికి తరలించారు. సూర్య గ్లోబల్ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు.

గ్యాస్ లీకైన ప్రమాదంలో గృహిణికి గాయాలు

ప్రజాశక్తి - మండపేట

ఒక ఇంట్లో గ్యాస్ లీక్ కావడంతో గహిణికి గాయాలయ్యాయి. స్థానికులు, అగ్నిమాపక అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. స్థానిక రైతు బజార్ ఎదురుగా ఉన్న వీధిలో కొత్తల అప్పారావు భార్య కష్ణవేణితో కలిసి జీవిస్తున్నారు. శనివారం ఉదయం వంట చేసేందుకు కష్ణవేణి గ్యాస్ స్టవ్ వెలిగిస్తుండగా ఒక్కసారిగా మంటలు వచ్చాయి. దీంతో ఆమె కేకలు పెట్టింది. చుట్టుపక్కల వారు ఇది గమనించి అగ్నిమాపక అధికారులకు సమాచారం అందించారు. మండపేట అగ్నిమాపక అధికారి హనుమంతరావు, సిబ్బంది వచ్చి మంటలను అదుపు చేశారు. ఈ ప్రమాదంలో రూ.రెండు లక్షల ఆస్తి నష్టంతో పాటు గహిణి స్వల్పంగా గాయపడిందని అగ్నిమాపక అధికారి తెలిపారు.

సమ్మేళనంలో మాట్లాడుతున్న రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య

వైపిపితో బిసిలకు అధికారం : ఆర్.కృష్ణయ్య

ప్రజాశక్తి-చాగల్లు

బిసి వర్గాల రాజకీయ, ఆర్థిక అభివృదిధ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వంలో నెరవేరిందని రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య అన్నారు. శనివారం చాగల్లు శ్రీకృష్ణ దేవరాయ కళ్యణ మండపంలో నిర్వహించిన బిసి సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఎంఎల్‌ఎ తలారి వెంకట్రావు అధ్యక్షతన నిర్వహించిన ఈ సదస్సులో ఎంఎల్‌సి కౌరు శ్రీనివాసరావు, డాక్టరు గూడూరి శ్రీనివాసరావు, డాక్టర్ అనసూరి పద్మలత, పిల్లి నిర్మల, ఎంపిపి మట్టా వీరాస్వామి, సర్పంచ్ ఉన్నమట్ల మనశ్శాంతి, వైసిపి మండల అధ్యక్షుడు చెల్లెంకుల మల్లేశ్వరరావు పాల్గొన్నారు


అంగన్‌వాడీ భవనాన్ని ప్రారంభిస్తున్న మంత్రి వేణు

అభివృద్ధి, సంక్షేమం ప్రభుత్వ ధ్యేయం

ప్రజాశక్తి-కడియం

అభివృద్ధి, సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ పేర్కొన్నారు. మండలంలోని వేమగిరిగట్టు, జక్కంపూడి నగర్ ప్రాంతాల్లో శనివారం మంత్రి వేణు స్థానిక నాయకులు, అధికారులతో కలిసి రూ.87.44 లక్షలతో చేపట్టి పూర్తి చేసిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి వేణు మాట్లాడారు. గట్టు ప్రాంతంలో రూ.24 లక్షలతో నిర్మించిన రెండు నూతన అంగన్వాడీ భవనాలు, సుమారు రూ.40.5 లక్షలతో చేపట్టిన తాగునీరు పైపులైన్, కుళాయిలను ప్రారంభించారు. అనంతరం జక్కంపూడి నగర్‌లో సుమారు రూ.30 లక్షలతో నిర్మించిన నూతన రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు గిరజాల బాబు, వై.స్టాలిన్, ఎంపిడిఒ రాజ్ మనోజ్, పంచాయతీరాజ్ ఎఇ త్రిమూర్తులు, ఆర్‌డబ్ల్యుఎస్ డిఇ శ్రీనివాస్ పాల్గొన్నారు.

అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభం

ప్రజాశక్తి - కరప

మండలంలోని ఉప్పలంకలో గ్రామ సర్పంచ్ బొమ్మిడి నయోమి సతీష్ అధ్యక్షతన ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం శనివారం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌ఎ కురసాల కన్నబాబు పాల్గొని లబ్ధిదారులకు పట్టాలను పంపిణీ చేశారు. అనంతరం నడకుదురు గ్రామంలో నూతనంగా నిర్మించిన పశు వైద్యశాల భవనాన్ని ప్రారంభించారు. కరపలోని రామకంచిరాజు నగర్‌లో నిర్మించిన తోలుబొమ్మలాట కళాకారుల సంఘం సంక్షేమ భవనాన్ని ఆయన ప్రారంభించారు. నడకుదురు సర్పంచ్ దేగల లలిత కుమారి, కరప సర్పంచ్ ఆశాజ్యోతి, ఎంపిపి శ్రీలక్ష్మి, జడ్‌పిటిసి సభ్యులు వై సుబ్బారావు, ఎంపిటిసి సభ్యులు భీమన్న, నాయకులు మద్దూరి గంగ భవాని, సాదే విజయలక్ష్మి, నక్క సత్తిబాబు పాల్గొన్నారు.

మహిళా చైతన్యంతో సామాజిక వికాసం

ప్రజాశక్తి - పెద్దాపురం, తాళ్లరేవు

మహిళా చైతన్యం ద్వారానే సమాజం అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చెందుతుందని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఒ జి.ఉష అన్నారు. స్థానిక ఐసిడిఎస్ కార్యాలయంలో అంగన్‌వాడీ వర్కర్లు, ఆయాలతో నిర్వహించిన మహిళా దినోత్సవ సభకు ఆమె అధ్యక్షత వహించి మాట్లాడారు. మహిళలు నూరు శాతం చదువుకుని ఉన్నత విద్యావంతులుగా మారి ఉపాధి రంగంలో ప్రవేశిస్తే దేశ ఆర్థిక వ్యవస్థ అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ సభలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు. అలాగే తాళ్లరేవులో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రజా సంఘాల నాయకులు పి.ఆదిలక్ష్మి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఈశ్వరీ బాయి, నిర్మల, వెంకటరమణ, చంద్రావతి, కళావతి, ఉషారాణి, శ్రీదేవి మహిళా దినోత్సవం ప్రాధాన్యతను వివరించారు.

జిల్లాలో మారుతున్న సమీకరణం

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

ఉమ్మడి జిల్లాలో అధికార వైసిపి, విపక్ష టిడిపి, జనసేన పార్టీల నేతలు సమీకరణాలు ముమ్మరం చేశారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కసరత్తు జరుగుతోంది. ఇప్పటికే కొన్ని నియోజకవర్గాల్లో అభ్యర్థులను ఖరారు చేసిన విషయం విదితమే. మరికొన్ని నియోజకవర్గాల్లో ఆశావహులు అధినేతల ప్రకటన కోసం ఎదురు చూస్తున్నారు. సాధారణంగా ఎన్నికల కోడ్ విడుదలైన అనంతరం ప్రచారాలు, అభ్యర్థుల తాయిలాలు, హామీలు గుప్పించడం పరిపాటి. అయితే తాజా ఎన్నికలల్లో పూర్తి భిన్నమైన పరిస్థితులు నెలకొన్నాయి. ఎన్నికల కోడ్‌కు ముందే ప్రచార జోరు ఊపందుకుంది. గ్రామాలతో మొదలై నియోజకవర్గ కేంద్రాల వరకూ అధికార, విపక్ష నేతలు ప్రచారాస్త్రాలకు పదును పెట్టారు. ఒక వైపు హోర్డింగ్‌లు, మరోవైపు మైక్ ప్రచారాలు జోరందుకున్నాయి. అభ్యర్థులు తాజాగా మరో అడుగు ముందుకు వేసి కుల, మత సమీకరణలు ప్రారంభించారు. గడిచిన వారం రోజులుగా కులాల వారీగా సమావేశాలు జోరందుకున్నాయి. కుల, మత ప్రాతిపదికన ఓటర్లను ప్రలోభాలకు గురి చేయకూడదని అత్యున్నత న్యాయ స్థానం స్పష్టం చేసిన విషయం విదితమే. అయితే తాజా పరిణామాలపై ఉన్నతాధికారులు ఏ విధంగా స్పందిస్తారో వేచి చూడాలి.

అధికారులు సిద్ధం

అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలకు అధికార యంత్రాంగం రంగం సిద్ధం చేసింది. ఉన్నతాధికారుల ఆదేశాలతో ఇప్పటికే ఓటర్ల జాబితాను ప్రకటించిడం, అభ్యంతరాలను స్వీకరించడం వంటి కీలక కార్యక్రమాలు నిర్వహించిన విషయం విదితమే. మరో వైపు కొత్త ఓట్లు నమోదుకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి యువతను ఓటర్లుగా చేర్పుతున్నారు. రిటర్నింగ్ అధికారుల కేటాయింపు ప్రక్రియ పూర్తయ్యింది. అధికార ప్రతిపక్ష పార్టీలతో ఉన్నతాధికారులు సమావేశాలు నిర్వహించడంతో పాటు రాబోయే ఎన్నికల విధులతో ప్రత్యక్ష సంబంధం ఉన్న పలువురు అధికారులు, ఉద్యోగుల బదిలీలు జరిగాయి. ఎన్నికల కేంద్రాలపైనా స్పష్టత వచ్చింది. ఓటింగ్ నిర్వహణకు బ్యాలెట్ యూనిట్లు (బియు), ఓటర్ వెరిఫైడ్ పేపర్ ఆడిట్ ట్రయల్ కంట్రోల్ యూనిట్‌ను రాష్ట్ర ఎన్నికల సంఘం పంపింది. రాజకీయ పార్టీ ప్రతినిధుల సమక్షములో వివి పాట్స్‌ను తనిఖీలు చేసి స్ట్రాంగ్ రూమ్ గొడౌన్ డిపాజిట్ చేశారు. ఇప్పటికే ఫస్ట్‌లెవల్ కమిటీ (ఎఫ్ఎల్‌సి) పరిశీలన ప్రక్రియను సైతం పూర్తి చేశారు. అత్యంత కీలకమైన వివి.ప్యాట్‌లను లాలా చెరువులోని స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపరిచారు. సిసి కెమెరా, 24 గంటల పర్యవేక్షణతోకట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టారు.

మార్చిలోనే మంటలు

జిల్లాలో మంటలు మొదలయ్యాయి. దీంతో ఉమ్మదీత, ఉక్కపోతతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాపోతున్నారు. వారం రోజులుగా ఉష్ణోగ్రతలు క్రమ క్రమంగా పెరుగుతున్నాయి. భానుడి ధాటికి ఉదయం 9 గంటల నుంచి ఎండ తీవ్రత అధికమవుతోంది. ప్రయాణికులు దాహార్తిని తీర్చుకునేందుకు కార్పొరేషన్‌లు, మున్సిపాలిటీలు ఇప్పటి వరకూ ఎటువంటి ప్రయత్నాలు చేయకపోవటం విమర్శలకు దారి తీస్తోంది. మరోవైపు విద్యుత్ కోతలు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. విద్యుత్ వినియోగం జిల్లాలో 21 మిలియన్ యూనిట్లకు చేరడంతో అప్రకటిత విద్యుత్ కోతలు అనివార్యంగా మారాయి. జిల్లాలో సర్వీసు సంబంధిత సమస్యల పేరుతో అధికారులు మరమ్మతులు ప్రారంభించారు. ఈ నేపథ్యంలో విద్యుత్ అంతరాయం ఏర్పడటతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

ఘనంగా మహిళా దినోత్సవం

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం, చాగల్లు

ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం రాజమహేంద్రవరం, కొవ్వూరు బాలికల వసతి గృహాల్లో మహిళా దినోత్సవం సంధర్భంగా సదస్సు నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎన్.రాజా మాట్లాడుతూ మనువాదుల పాలనలో మహిళల హక్కులు ప్రమాదంలో పడ్డాయన్నారు. రిజర్వేషన్లు ఇస్తున్నట్లు చెబుతూనే 2029 నుంచి అమలు చేస్తామని చెప్పడం బిజెపికి మహిళల పట్ల ఉన్న గౌరవం ఏపాటిదో అర్థమవుతోందని విమర్శించారు. అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో మహిళలపై దాడులకు అడ్డూ అదుపూ లేదన్నారు. మణిపూర్ సంఘటనే దీనికి నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో గర్ల్స్ కో కన్వీనర్ ముదిల, కనక ఉమామహేశ్వరి పాల్గొన్నారు.

రాజమండ్రిలో మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాజా

చాగల్లు మండల పరిషత్ పాఠశాలలో మహిళా దినోత్సవాన్ని యుటిఎఫ్, సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా మహిళా అసోసియేట్ అధ్యక్షురాలు విజయగౌరి, సాయిస్ఫూర్తి హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ విజయరామరాజు చాగల్లు గవర్నమెంట్ మెడికల్ ఆఫీసర్ తనూజ పాల్గొన్నారు. విజయగౌరి మాట్లాడుతూ సమాజంలో ప్రతి స్త్రీకీ సమానపనికి సమాన వేతనం ఉండాలని, ఏ హక్కులైనా ఉద్యమం ద్వారానే సాధించగలమని తెలిపారు. సిఐటియు ఆశా వర్కర్ల రాష్ట్ర కౌన్సిలర్ కె.పోశమ్మ మాట్లాడుతూః దేశంలో, చిన్న పిల్లలపై జరుగుతున్న అత్యాచారాలు పూర్తిగా నిర్మూలించడానికి కఠినమైన చట్టాలు చేయాలని, చట్ట సభల్లో 50 శాతం మహిళా రిజర్వేషన్స్ అమలు చేయాలని, తెలిపారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జె.రాజశేఖర్, పి.రవివర్మ, ఉపాధ్యాయులు, సిఐటియు నాయకులు కె.దుర్గారావు, ఆదాము, ఆశా వర్కర్స్, మెడికల్ ఆఫీసర్స్, మెడికల్ వర్కర్స్, అంగన్వాడీ కార్యకర్తలు, మధ్నాహ్న భోజన కార్మికులు, వాలంటీర్స్ పాల్గొన్నారు.

చాగల్లులో..

పలు గ్రామాల్లో పోలీసుల కవాతు

ప్రజాశక్తి - కరప

మండలంలోని గొర్రిపూడి, కరప, ఆరట్లకట్ల గ్రామాల్లో సిఐ కె.శ్రీనివాస్, ఎస్ఐ రామకృష్ణ సారథ్యంలో కేంద్ర సాయుధ బలగాలు శనివారం కవాతు నిర్వహించాయి. అయితే అరట్లకట్ట గ్రామ సర్పంచ్, గ్రామ వైసిపి నాయకుడు ఓవరాక్షన్ చేస్తూ కవాతులో హంగామా చేయడం చర్చానీయాంశంగా మారింది. శాంతిభద్రతల కోసం ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని ఓటర్లకు ధైర్యాన్ని కల్పించేందుకు నిర్వహించే పోలీసు కవాతులో వైసిపి నాయకుడు అగ్రభాగన ఉండి హంగామా చేయడం ఏమిటని స్థానికులు చర్చించుకున్నారు. పోలీసుల కవాతులో వైసిపి నాయకుడి పాల్గొనేందుకు పోలీసులు ఎలా అనుమతి ఇచ్చారనే అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాకినాడ రూరల్ సిఐ మాట్లాడుతూ ప్రజలకు రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును ప్రజలు స్వేచ్ఛగా వినియోగించుకునేందుకు కేంద్ర పోలీస్ బలగాలు భద్రత, భరోసా ఉంటుందని తెలియజేసేందుకు ఈ కవాతు నిర్వహించడం జరిగిందన్నారు.

మూడు వేల మందికి అన్నదానం

ప్రజాశక్తి - సామర్లకోట

మహాశివరాత్రి రథోత్సవం సందర్భంగా శనివారం రాత్రి రథం షెడ్ సెంటర్ వద్ద గోలి వారి వీధిలో 3000 మందికి మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. నిర్వాహకులు ఆలోక్ జైన్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో గొలివారి వీధి, రథంషేడ్ సెంటర్లో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలోక్ జైన్, ఆగ్ర నరేంద్ర భాస్కర్, లోకవురెడ్డి విశ్వేశ్వరరావు, విజయ్, సరోజ్ వాసు, వెంకన్నదొర, సంతోష్, చందు, సతీష్ వర్రే సతీష్ తదితరులు పాల్గొన్నారు.

యానాం వార్తలు

అసెంబ్లీ ఎన్నికల ఇన్‌ఛార్జిగా సత్తిబాబు

ప్రజాశక్తి - యానాం

సత్తిబాబును సత్కరిస్తున్న అభిమానులు

కాంగ్రెస్ పార్టీ యానాం నియోజకవర్గ ఎన్నికల ఇన్‌ఛార్జ్‌గా మల్లాడి సత్యనారాయణ(సత్తిబాబు)ను నియమిస్తూ ఆ పార్టీ అధిష్టానం శనివారం ఉత్తర్వు లు జారీ చేసింది. ఈ మేరకు ఫెర్రీ రోడ్డులో ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యా లయంలో అభిమానులు మల్లాడి సత్తిబాబును సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బాణాసంచా కాల్చి, కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అర్ధాని దినేష్, ఎన్నికల ఇన్‌ఛార్జ్ మల్లాడి సత్యనారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తా మని అన్నారు. ఈ కార్యక్రమంలో దున్నా చక్రవర్తి, లంక బంగారం, మున్నా, చౌదరి, అంజయ్య, శ్రీను, గణేష్, చంటి, ప్రసాద్, బాబి పాల్గొన్నారు.

11న నీటి సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - యానాం

యానాం ప్రజా పనుల శాఖ ద్వారా టౌన్ వాటర్ వర్క్స్ వద్ద నిర్వహణ పనులు జరుగుతున్న కారణంగా ఈనెల 11న మెట్టకూరు, గోపాల్ నగర్, అంబేద్కర్ నగర్, కురసం పేట, ఫ్రాన్స్ తిప్ప గ్రామాల్లో సాయంత్రం పూట మంచినీటి సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఎఇ కాళ్ల నాగరాడ ఓ ప్రకటనలో తెలిపారు. కావున ప్రజలు సహకరించి ముందుగానే నీటిని నిలువ చేసుకోవాలని ఆయన కోరారు.

రీజెన్సీ విద్యార్థినులకు పురస్కారాలు

ప్రజాశక్తి - యానాం

చిత్ర బ్రహ్మ బాపు 90వ జయంతి సందర్భంగా కళానిలయం ఆధ్వర్యంలో బాపు చిత్రకళా వేడుకలు హైదరాబాదులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రీజెన్సీ పబ్లిక్ స్కూల్‌లో చదువుతున్న 16 మంది విద్యార్థినులకు చిత్రకళా పురస్కారాలు లభించాయని హెచ్ఎం టివిఎస్ఎస్‌వి.ప్రసాద రావు శనివారం తెలిపారు. త్యాగరాయ గానసభ ఆడిటోరియంలో ప్రముఖ సినీ నటుడు హరీష్ చేతుల మీదుగా బాపు చిత్రకళ పురస్కారం, జై ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌ను అందుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థినులను, పాఠశాల చిత్రకళ ఉపాధ్యాయురాలు పెన్మత్స ప్రశాంతి లను ఆయన అభినందించారు.

ఉత్సవాలకు ఆభరణాలతో అలంకరించాలి

ప్రజాశక్తి - యానాం

ఈ నెల 11 నుంచి ప్రారంభం అయ్యే వెంకటేశ్వర స్వామి కల్యాణోత్సవాల్లో స్వామికి ఆభరణాలతో అలంకరించాలని ఉత్సవ నిర్వాహకులు పరిపాలనాధికారి మునిస్వామిని కోరారు. ఆర్ఇఒ ఛాంబర్‌లో శనివారం ఆయనతో నిర్వాహకులు కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఏడాది కల్యాణ ఉత్సవాలకు స్వామికి ఆభరణాలు అలంకరించలేదని, ఈ ఏడాదైనా ఆభరణాలతో అలంకరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై ఆయన సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ నిర్వాహకులు నల్లం సురేష్, బెజవాడ నిరంజన్, నక్కల సుబ్బన్న, పులవర్తి శీను, పండు సిద్ధార్థకుమార్, చిక్కాల నరసింహమూర్తి, సబ్బతి లోకేష్, లక్ష్మీ బాయ్ పాల్గొన్నారు.

11 నుంచి మీసాల వెంకన్న కల్యాణోత్సవాలు

ప్రజాశక్తి - యానాం

మీసాల వెంకన్న కళ్యాణోత్సవాలను ఈ నెల 11 నుంచి ఏప్రిల్ 2 వరకు నిర్వహించనున్నట్లు ఆలయ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఖండవల్లి రామకృష్ణ తెలిపారు. స్థానికంగా శనివారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ కళ్యాణోత్సవం సందర్భంగా ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ దంపతులు స్వామికి సువర్ణ మంగళసూత్రం, ముత్యాల తలంబ్రాలు సమర్పిస్తారన్నారు. పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు దంపతులు యజ్ఞోపవీతం, తలంబ్రాలు సమర్పిస్తారన్నారు. పుదుచ్చేరి ప్రభుత్వం తరపున పరిపాలనాధికారి మునిస్వామి దంపతులు స్వామికి పట్టు పీతాంబరాలు సమర్పిస్తారని తెలిపారు.

సిఎం సహాయ నిధి చెక్కు అందజేత

ప్రజాశక్తి-రాజా మహేంద్రవరం రూరల్

సిఎం సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కును శనివారం పచ్చదనం, సుందరీకరణ కార్పొరేషన్ ఛైర్మన్ చందన నాగేశ్వర్ బాధితునికి అందజేశారు. రూరల్ మండలం రాయుడుపాకలు గ్రామానికి చెందిన బొర్రా శివ బ్రెయిన్‌లో నరాలు చచ్చుబడి పోయి ఆరోగ్యం క్షీణించింది. నెల రోజుల నుంచి ప్రయివేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. దీంతో ఈ విషయాన్ని నాగేశ్వర్‌కు వైసిపి నాయకులు తెలిపారు. ఆయన చొరవ తీసుకుని సిఎం రిలీఫ్ ఫండ్ నుంచి సాయం మంజూరు చేయించారు. ఆ కుటుంబానికి రూ.2.30 లక్షల చెక్కును అందించారు. పేదల ఆరోగ్య సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజల వెన్నంటి ఉంటుందని నాగేశ్వర్ తెలిపారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్ ప్రతి పేద వాడినీ ఆదుకోవడానికి ఆరోగ్యశ్రీ పథకం వర్తించని జబ్బులకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద పేద ప్రజలకు ఆర్థిక సహాయం అందిస్తూ ఆదుకుంటున్నారని తెలిపారు. పేద ప్రజల ఆరోగ్య భద్రత కోసం ఆరోగ్య శ్రీ పథకం ద్వారా రూ.25 లక్షలకు పెంపు చేసి ఖరీదైన కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని అందిస్తున్నామని చందన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు నల్లవెల్లి సుబ్బారావు, నల్లవెల్లి శ్రీను, అల్లాడి. వీర గణేష్, అల్లాడి శివరామకృష్ణ, సుంకర రాయుడు, చప్పిడి. వీర్రాజు, సుంకర నరేష్ బాబు, వాకపల్లి సుదర్శన్ పాల్గొన్నారు.


చెక్కు అందిస్తున్న చందన నాగేశ్వర్

విశ్రాంత ఉద్యోగుల సంఘం అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి-చాగల్లు

విశ్రాంత ఉద్యోగుల సంఘ సమావేశం శనివారం అంబేద్కర్ రీడింగ్ భవనంలో సంఘం అధ్యక్షులు కోడి నాగేశ్వరరావు అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఈ సమావేశంలో నాగేశ్వరరావు మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. దేగల నాగేశ్వరరావు, గంగాధరం, వెంకటరత్నం, కెఎస్ఎన్.మూర్తి పాల్గొన్నారు.

పక్కిలంకలో మేం సిద్ధంలో వైసిపి నాయకులు

పంటలకు సాగునీరు అందించాలి

ప్రజాశక్తి - తాళ్లరేవు

మండలంలో పలు ప్రాంతాల్లో సాగునీరు లేక పంటలు ఎండిపోతున్నాయని వెంటనే సాగునీరు అందించి పంటలను కాపాడాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి వల్లు రాజబాబు డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని చొల్లంగి గ్రామంలో వ్యవసాయ పొలాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా రాజబాబు మాట్లాడుతూ మండలంలో చొల్లంగి, చొల్లంగిపేట, జి. వేమవరం, పి.మల్లవరం, పోలేకుర్రు, జార్జిపేట, నీలపల్లి గ్రామాల్లో ప్రతి ఏడాది నీటి ఎద్దడి ఏర్పడుతుందన్నారు. ఈ సమస్య పునరావృతం కాకుండా చూడాలని అధికారులను ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పరిస్థితి మారడం లేదన్నారు. చొల్లంగి గ్రామంలో మెయిన్ రోడ్డు తూర్పు భాగంలో 200 ఎకరాల్లో రైతులు విత్తనాలు వేశారని అన్నారు. విత్తనం వేసిన దశలోనూ నీటిని అందించలేని స్థితిలో నీటిపారుదల శాఖ అధికారులు ఉన్నారని అన్నారు. ప్రస్తుతం ఆ పొలాలు బీటలు తీస్తున్నాయని, తక్షణమే సాగునీటిని సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం ఇరిగేషన్ జెఇతో మాట్లాడి సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఇప్పటికే ఎకరానికి రూ.25వేలు పెట్టుబడి పెట్టారని, రైతులు నష్టపోకుండా అధికారులు తగిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతులతో కలిసి ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ పర్యటనలో శ్రీపాదం సత్యనారాయణ,ోలంగి భద్రం, కట్ట శ్రీనివాసు, రేలంగి చందు, ముంగర శ్రీను రైతులు పాల్గొన్నారు.

మత్స్యకారుల సొమ్ము దోచేస్తున్న ద్వారంపూడి

ప్రజాశక్తి - కాకినాడ

మత్స్యకారులకు అందాల్సిన సొమ్మును ఎంఎల్ఎ ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి దోచేస్తున్నాడని మాజీ ఎంఎల్ఎ వనమాడి కొండబాబు ఆరోపించారు. స్థానిక టిడిపి కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పన్నుల రూపంలో ప్రజలు చెల్లించిన సొమ్మును నగర పాలక సంస్థ టిడిఆర్ బాండ్ల ద్వారా సుమారు రూ.600 కోట్లు కొట్టేయడంతోపాటు, 2019లో ఒఎన్‌జిసి, జిఎస్‌పిసి ఇచ్చిన సుమారు రూ.1000 కోట్లను దోచుకున్నారని ఆరోపించారు. కాకినాడ జిల్లా పరిధిలో చమురు అన్వేషణ నిమిత్తం ఒఎన్‌జిసి సంస్థ సర్వే నిర్వహిస్తోందని, దానిలో నష్టపోయే మత్స్యకారులు ఎంతమంది ఉంటారు? ఆ గ్రామాల్లో ప్రజాభిప్రాయం సేకరించి పరిహారానికి ఎంపిక చేయాలంటూ ఈ ఏడాది జనవరి 9న ఒఎన్‌జిసి రాష్ట్ర ప్రభుత్వానికి లేఖను పంపిందని తెలిపారు. ఆ లేఖను ప్రభుత్వం ఫిబ్రవరి 9న జిల్లా కలెక్టర్, మత్స్యశాఖలకు సమాచారం అందించిందన్నారు. మార్చి మొదటి వారం నుంచి తాము సముద్రంలో సర్వే పనుల కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపినా ఎంఎల్ఎ ద్వారంపూడి ఆ లేఖను బహిర్గతం చేయకుండా అధికారులను అడ్డుకున్నారన్నారు. రోజురోజుకు తమను ఎంఎల్ఎ ద్వారంపూడి మోసం చేస్తున్నారని గ్రహించి మత్స్యకారులంతా ఉద్యమం చేసేందుకు సిద్ధపడ్డారన్నారు. ఈ విషయం తెలిసిన ద్వారంపూడి మత్స్యకారులకు ఏదో చేస్తున్నానని నటనను ప్రారంభించారన్నారు. గతంలో ముమ్మిడివరం నియోజకవర్గంతోపాటు అమలాపురం పార్లమెంటు పరిధిలో ఆయా సంస్థలు రూ.700 కోట్లను అక్కడ మత్స్యకారులకు పరిహారం అందించిందని, అంతకంటే కాకినాడ పార్లమెంట్ పరిధిలోని మత్స్యకారులకు సుమారు రూ.1000 కోట్ల వరకూ ఆ సంస్థలు విడుదల చేసినా వాటిని మత్స్యకారులకు అందకుండా ద్వారంపూడి, జగన్ సిఎం జగన్‌లు దోచేశారన్నారు. ద్వారంపూడి, సిఎం జగన్లు కలిసి ఆ సంస్థల నుంచి వచ్చిన పరిహారాన్ని ప్రయివేటు ఖాతాలకు మళ్లించి ప్రభుత్వం ఇస్తున్నట్లుగా ప్రచారం చేశారన్నారు. అందుకే తాను వెయ్యి కోట్లను వీళ్ల దోచేసారని చెబుతున్నట్లు వనమాడి అన్నారు. ఫిబ్రవరిలో సర్వే చేయాలంటూ ఉత్తర్వులు వస్తే దానికి మత్స్యకార్లతో ప్రజాభిప్రాయం ఎందుకు సేకరించలేదో కలెక్టర్, మత్స్యశాఖ అధికారులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో టిడిపి, మత్స్యకార నాయకులు మల్లిపూడి వీరు, తుమ్మల రమేష్, చోడిపల్లి సతీష్ పాల్గొన్నారు.

ప్రక్కిలంకలో మేం సిద్ధం..

ప్రజాశక్తి-తాళ్లపూడి

మండలంలోని ప్రక్కిలంక గ్రామంలో బూత్ లెవెల్ కమిటీ నాయకులు శనివారం మేం సిద్ధం మా బూత్ సిద్ధం కార్యక్రమం నిర్వహించారు. ప్రక్కిలంక, పైడిమెట్ట గ్రామాల్లో వైసిపి పథకాలపై ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జొన్నకూటి పోసిరాజు, యాళ్ల బాబూరావు, కొల్లి దుర్గారావు, సత్యనారాయణ పాల్గొన్నారు.

ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కేంద్రాల ప్రారంభం

ప్రజాశక్తి - సీతానగర

చినకొండేపూడి, ముగ్గళ్లలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కేంద్రాలను పిహెచ్‌సి వైద్యులు డాక్టర్ నేతుల రాజు ఆధ్వర్యంలో శనివారం ప్రారంభించారు. ఎంపిపి గుర్రాల జోత్స్న, చినకొండేపూడి సర్పంచ్ పాల్ శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముగ్గళ్లలో ఈ కార్యక్రమంలో ముదునూరి రాజు, కూచిపూడి బాబ్జి, రుద్రం వీరేంద్ర, ఎంపిహెచ్ఇఒ రాయుడు, ఎంపిహెచ్ఎస్ కె.సుధాకర్ పాల్గొన్నారు.

పేరు మార్పు

నా యొక్క పాత పేరు **శింగంశెట్టి వెంకయ్యమ్మ,** భర్త: శింగంశెట్టి పట్టాభిరామయ్య, నేను డోరు నెం. 65-2-6/4, సాయి హసిత అపార్టుమెంట్స్, నరసన్న నగర్, కాకినాడ అర్బన్ మండలం, కాకినాడ జిల్లా నందు నివసించుచున్నాను. ఇకమీదట నా పేరు **శింగంశెట్టి రత్నకుమారి,** భర్త: శింగంశెట్టి పట్టాభిరామయ్య, డోరు నెం. 65-2-6/4, సాయి హసిత అపార్టుమెంట్స్, నరసన్న నగర్, కాకినాడ అర్బన్ మండలం, కాకినాడ జిల్లా అని యావన్మందికి ఈ ప్రకటన ద్వారా తెలియపరచడమైనది.

కాకినాడ, 08-03-2024

శింగంశెట్టి వెంకయ్యమ్మ

In the Court of the IVth Additional Junior Civil Judge at Kakinada
O.S. No. 244/2020

Between:
Tadi Veera Venkata Satyanarayana ...*Plaintiff*
AND
Tadi Suryanarayana (died) and Others ...*Defendants*
To:
3rd Defendant:
Tadi Suryanarayana alias Suribabu, S/o. (late) Suryanarayana, aged 40 years, Thota Thrimurthulu Colony, Thota peta, Draksharamam.

పై నెంబరు దావాలో 3వ ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారాను, పోస్టల్ ద్వారాను ఎన్నిసార్లు సమన్లు పంపినను ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనకుడగా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది. 27-3-2024వ తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు గారి ద్వారా గాని హాజరై మీయొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని ఎడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
ఎం.జవహర్ ఆలీ
అడ్వకేట్, డోర్ నెం.25-6-11,
గంజాం వారి వీధి, కాకినాడ
సెల్: 9848307906

IN THE HONOURABLE COURT OF THE III ADDITIONAL JUNIOR CIVIL JUDGE CUM XIII ADDITIONAL METROPOLITAN MAGISTRATE, AT ANAKAPALLE
O.S. No 71/2023

Between:
1. Jonnarapu Rajeswari
2. Jonnarapu Sravani
3. Jonnarapu Divya
4. Jonnarapu Vanitha ... Plaintiffs

And:
Sivakota Ashirvadam ... Defendant

NOTICE

To:
Sivakota Ashirvadam,
S/o Peda Appa Rao, D.No 9-171,
Kothapeta Village Gollapudi,
East Godavari District.

Please take notice that the above suit, which is filed against you for grant of permanent injunction, stands posted to **28-03-2024** for your appearance. If you have any objection you may attend either personally or through an advocate before the above said Court at **10.30 A.M. on 28-03-2024** failing which the matter will be decided exparte in your absence.

(By order of the Court)
KANDREGULA LEELA HARI PRASAD,
Advocate, Gajuwaka,
Visakhapatnam-26,
Visakhapatnam, Cell: 81432 72790
Dt: 09-03-2024

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
O.S. No. 395/2023

Between:
UCO Bank, rep. by its Branch Manager, Rajamahendravaram Branch, Rajamahendravaram. ...*Plaintiff*
AND
D-1: Yedla Shyam Kumar, S/o. Srinivasa Rao, Hindu, aged 32 years, R/o. D.No. 44-13-95, Ramalayam Street, Annapurnamma peta, Rajahmundry, E.G.Dist.,
D-2: Kota Chandra Sekhar, S/o. K.Lakshmana Rao, Hindu, aged 35 years, R/o. Sri Nilayam Apartments, Rajahmundry, E.G.Dist.,
...*1, 2 Defendants*

పై నెంబరు దావాలో 1, 2 ప్రతివాదులు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 20-3-2024 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
డి.వి.కె.రమేష్
రాజమండ్రి **డి.వాణి రమేష్**
10-3-2024 అడ్వకేట్స్, రాజమండ్రి

In the Court of the Principal Junior Civil Judge at Kakinada
I.A. No. 204/2023 in O.S. No. 157/2023

Between:
State Bank of India, Retail Assets, Small & Medium Enterprises Center, Kakinada, Rep. by its Authorized Signatory, Visamsetty Rajasekhar. ...*Petitioner/ Plaintiff*
AND
Sodabathula Sai Kumar and Others ...*Respondents/ Defendants*
To:
Respondents/ Defendants:
1) Sodabathula Sai Kumar, S/o. Sodabathula Sesha Giri, aged 26 years, Student, R/o. Door No. 3-18A-7/1A, Ayodya Nagar, Kakinada.
2) Sodabathula Seshagiri, S/o. Venkatarao, aged 45 years, Business, R/o. Door No. 3-18A-7/1A, Ayodya Nagar, Kakinada.

పై నెంబరు దావా మరియు పిటిషన్‌లో 1వ మరియు 2వ ప్రతివాదులు/ రెస్పాండెంట్స్ అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు మరియు I.A. No. 204/2023 నోటీసులు పంపినను మీరు ఉద్దేశ్యపూర్వకగా తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది. 19-04-2024వ తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు గారి ద్వారా గాని హాజరు అయ్యి మీయొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై దావా మరియు పిటిషను మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
K.V.S.V.LAKSHMAJI RAO
Advocate, Kakinada
Cell: 9866211196